

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 465 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 4 జూలై 2025 | వెల : 4/-




# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం
- త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది. అందుకు కసరత్తు సైతం మె?దలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 4న హైదరాబాద్ కు రానున్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి కార్యకర్తల స మావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశనం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేయనున్నారు. స్థానిక సమరానికి - మిగతా 3లో



## భారత్‌పై ‘ఆర్థిక బంకర్ బస్టర్’

- అమెరికాకు ఆందోళనలు తెలియజేశామన్న జైశంకర్
- తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నాం
- ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉంది
- ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

- ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నాం
- మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం
- జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ
- పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను - మిగతా 3లో



## కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా.. వారితో సంబంధం లేదు

- హరీశ్‌రావు ఉత్తి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదు
- అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులను చెప్పాలి.
- కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తాం.

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్నిఅంశాలపై చర్చ జరుపుతామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. కేసీఆర్, మేము ఉద్యమంలో పని చేశామని, తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కోమటిరెడ్డి అన్నారు. తమకు హరీష్ రావు, కేటీఆర్‌లతో సంబంధం లేదని, వారు తమ లెక్కల్లోకి రారని - మిగతా 3లో



## భాజపాతో ‘చేయి’కలిపింది

- కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్
- ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించింది
- కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమే

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

- కేసీఆర్, హరీష్‌లపై మహేష్ గౌడ్ ఫైర్
- ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయి
- తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోంది
- కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా
- కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసింది

హైదరాబాద్

మాజీ మంత్రి హరీశ్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. గురువారం) గాంధీభవన్‌లో మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి - మిగతా 3లో



# కేరళలో 20 రోజులుగా బ్రిటిష్ ఎఫ్ 35 జెట్..
# రిపేర్ కుదరదు, ఇక మిగిలింది ఒక్కటే ఆప్షన్!

అత్యవసర పరిస్థితులతో కేరళలో దిగిన యూకే యుద్ధ విమానం ఎఫ్ 35 ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. 20 రోజుల తర్వాత మరమ్మత్తుల విషయంలో యూకే నిపుణులు చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన ఒకే ఒక్క ఆప్షన్‌నే పరిశీలిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్‌కు చెందిన నౌకాదళ విమాన వాహక నౌక ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మిషన్‌లో పాల్గొంది. జూన్ 14వ తేదీన ఈ నౌక నుంచి ఎగిరిన ఎఫ్ 35 ఫైటర్ జెట్ మిలిటరీ కార్గో ఎయిర్‌క్రాఫ్ట్.. ? తిరువంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. తొలుత సాంకేతిక సమస్యగా భావించిన నిపుణులు.. త్వరగతినే ఇది రిపేర్ అవుతుందని భావించారు. అయితే.. ఇంధనం తక్కువగా ఉండడం, ప్రతికూల వాతావరణం కారణంగానే ఇది ల్యాండ్ అయ్యిందని తర్వాతే తేలింది. ఈలోపు.. ల్యాండింగ్ అనంతరం హైడ్రాలిక్ స్నాగ్ అనే లోపం తలెత్తడంతో అది గాల్లోకి లేవలేదు. అప్పటి నుంచి సిబ్బంది విమానానికి నిరంతర భద్రత కల్పించారు. అలాగే భారత వైమానిక దళం లాజిస్టికల్ సహాయం అందిస్తూ వచ్చింది. ఈలోపు.. సుమారు 40 మంది బ్రిటిష్ ఇంజనీర్లు మరమ్మతుల కోసం కేరళకు వచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో విమానాన్ని విడదీసి ఆ భాగాల్ని తరలించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇన్నిరోజులకుగానూ.. విమానం పార్కింగ్, హ్యాంగర్ ఛార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారత వైమానిక దళం, నౌకాదళం, తిరువనంతపురం విమానాశ్రయ అధికారుల సహకారానికి హై కమిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

మీమ్స్ వైరల్

తిరువనంతపురంలో నిలిచిపోయిన బ్రిటన్ ఎఫ్-35బీ యుద్ధ విమానం గురించి సోషల్ మీడియాలో మీమ్స్ వైరల్ అయ్యాయి. %ూాశ%లో 4 కోట్లకే అమ్మకానికి! అని ఓ యూజర్ చమత్కరించారు. ఇది స్టెల్త్ కాదు... స్టక్! అంటూ మరో వ్యక్తి పోస్ట్ చేశారు. బ్రిటన్ టెక్నాలజీ.. చివరకు భారతీయ భూభాగంలో ఓడింది అంటూ ఓ మీమ్ దేశభక్తి టచ్‌తో వైరల్ అయ్యింది. ఇది ఫైటర్ జెట్ కాదు... పార్కింగ్ జెట్ అంటూ మరో యూజర్ ఎద్దేవా చేశారు.



ఇది టూమచ్ గురూ..

ఎఫ్ 35 జెట్.. స్టెల్త్ యుద్ధ విమానం.. ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి. ఇది షార్ట్ టేకాఫ్ %ం% వర్టికల్ ల్యాండింగ్ సామర్థ్యం కలిగి ఉంది. ఇలాంటి అత్యాధునికమైన విమానాలను ఇప్పటిదాకా అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలే వినియోగిస్తున్నాయి. అమెరికాకు చెందిన సంస్థ ఎఫ్ 35 జెట్..స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేస్తోంది. ఎఫ్ 35 జెట్.. ధర సుమారుగా 135.8 మిలియన్ డాలర్లు అంటే దాదాపు ?1,170 కోట్ల రూపాయలు ఉంటుంది. ఈ విమానంలో ఇంజిన్, ఆయుధ వ్యవస్థలు, స్టెల్త్ టెక్నాలజీ, అధునాతన సెన్సార్లు కూడా ఉంటాయి. ఇంజిన్ ఖర్చు మాత్రమే సుమారుగా %ని%19.7 మిలియన్ (169 కోట్లు) వరకు ఉంటుంది. ఒక్క గంట ఎగరడానికి సుమారుగా 38,000 (32.88 లక్షలు) ఖర్చవుతుంది. %ఖీ-35ద% యొక్క వార్షిక నిర్వహణ ఖర్చు సుమారుగా 6.8 మిలియన్ (58.8 కోట్లు) ఉంటుంది. అంతేందుకు.. ఈ జెట్‌లో వాడే హెల్మెట్ ధర %ని400,000 (3.4 కోట్లు). అంటే ఒక్క హెల్మెట్ ఒక లగ్జరీ కారు ధరతో సమానమన్నమాట. అంతేకాదు.. విమానాన్ని నడిపేందుకు ప్రత్యేక శిక్షణ అవసరం. ఇది కూడా ఖరీదైనదే.

పార్కింగ్ ఫీజు ఎంత చెల్లిస్తారంటే..

తిరువనంతపురం ఎయిర్‌పోర్టును వినియోగించుకున్నందుకు అధికారికంగా యూకే ప్రభుత్వం ఎంత పార్కింగ్ ఛార్జీలు చెల్లిస్తుంది అనే వివరాలు బయటకు రాలేదు. అయితే అది లక్షల్లోనే ఉండే అవకాశం ఉంది. తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్కింగ్, భద్రత, హ్యాంగర్ ఛార్జీలు కలిపి రోజుకు ?2%-%3 లక్షల వరకు ఉండొచ్చని విమానాశ్రయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 20 రోజుల పాటు విమానం అక్కడే నిలిచిన నేపథ్యంలో, మొత్తం ఖర్చు ?40%-%60 లక్షలు, అంతకంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

**బెంగళూరు :** ర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయనున్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ద రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కారణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హాసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు.ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ద రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ద రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్దరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు.కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హాసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్దరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హాసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఆ హక్కు ఆయనది మాత్రమే.. దలైలామా వారసుడి ఎంపికపై భారత్ స్పందన

**న్యూఢిల్లీ:** దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలకు ధర్మశాల ముస్తాబయ్యింది. మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్‌లాగ్‌ఖాంగ్‌లో వేడుకలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు భారత ప్రభుత్వం తరఫున హాజరు కాబోతున్నారు. తాజాగా.. దలైలామా వారసత్వం ఎంపికపై చర్చ నడుస్తుండడంతో ఆయన స్పందించారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ అదుపులో ఉండే వ్యక్తిని దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దలైలామాదే అంతిమ నిర్ణయమని కిరణ్ రిజిజు అన్నారు. "15వ దలైలామా ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుంది. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు తప్ప మరెవరికీ లేదు. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ అత్యంత ముఖ్యమైనది. తన వారసుడిని నిర్ణయించే హక్కు దలైలామాకే ఉంది" అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త దలైలామాను తామే ఎన్నుకుంటామంటూ చైనా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దలైలామా ఎంపిక 600 సంవత్సరాలుగా బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతోందని, తాను ఏర్పాటు చేసిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియ ను చేపడుతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండబోదని కుండబద్దలు కొట్టారు. దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని, బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. అయితే చైనా 14వ దలైలామా ప్రకటనపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. టిబెట్ చైనాకి చెందిన భూమిగా పేర్కొంటూ.. దలైలామా ఎంపికపై తమకే హక్కు ఉందని డ్రాగన్ వాదిస్తోంది. దలైలామా, పాంచెన్ లామా, ఇతర ప్రముఖ బౌద్ధ గురువుల ఎంపిక తప్పనిసరిగా 'గోల్డెన్ అర్న్' పద్ధతిలో.. అదీ చైనా ప్రభుత్వ ఆమోదంతోనే జరగాలి అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ పద్ధతి 18వ శతాబ్దంలో చింగ్ వంశాధిపతి ప్రవేశపెట్టిన విధానమని పేర్కొన్న ఆమె.. చైనా ప్రభుత్వం మత స్వేచ్ఛకు కట్టుబడి ఉందని, అలాగని మత సంబంధిత వ్యవహారాలపై నియంత్రణలు, బౌద్ధ గురువుల నియామకాల కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి అని ఆమె గుర్తు చేశారు. దలైలామా వారసుడి ఎంపికను బీజింగ్ ఆమోదించాలన్న చైనా డిమాండ్‌పై అమెరికా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకోసం ఆ దేశ పార్లమెంట్‌లో ఓ ప్రత్యేక చట్టాన్ని కూడా చేసింది. వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తాజాగా తెలిపారు. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో చేరింది. టిబెటన్ సంప్రదాయంలో.. ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక చిన్నారి శరీరంలోకి ప్రవేశించి.. పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. జూలై 6, 1935న టిబెట్ క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో జన్మించిన టెన్జిన్ గ్యాట్సోను.. రెండేళ్ల వయసులో 14వ దలైలామా గుర్తించారు. అయితే కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్నాయి. 1959లో టిబెట్ ద్వైభూమి లాసాలో తిరుగుబాటు విఫలం తర్వాత వెయ్యి మందికిపైగా బౌద్ధ సన్యాసులతో దలైలామా భారత్‌కు శరణార్థిగా వచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.



## భారత్‌పై 'ఆర్థిక బంకర్ బస్టర్'



**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. జైశంకర్ వాషింగ్టన్‌లో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. "మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలి" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## కేరళలో విషాదం..
### కూలిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం



కేరళలో విషాదం చోటు చేసుకుంది. కొట్టాయంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలోని ఒక భాగం కుప్పకూలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పలువురు గాయపడ్డారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఆసుపత్రిలోని 14వ వార్డుకు ఆనుకుని ఉన్న భవనం ఉదయం 11 గంటల ప్రాంతంలో కూలిపోయింది. తక్షణమే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా దాదాపు వంద మంది రోగులను అక్కడి నుంచి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అధికారులు ఆసుపత్రి వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమోనని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలాన్ని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ పరిశీలించారు. అధికారులు ఈ భవనం వాడుకలో లేదని అధికారులు చెబుతున్నారు. అయితే, భవనం కూలిపోవడానికి కొన్ని నిమిషాల ముందు కూడా ఆసుపత్రిలో రోగులు ఆ టాయిలెట్లను ఉపయోగించారంటూ కొందరు తెలిపారు.

## భాజపాతో 'చేయి'కలిపింది..



**అహ్మదాబాద్:** కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతపడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు భాజపా, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. "కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉండనుకుంటే.. విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను భాజపా పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో భాజపా వారిని చీవాట్లు కూడా పెట్టింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు" అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి. గుజరాత్‌లో నేటి నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరొచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.

# నిజాలు రాసిన పత్రికపై దుర్భాషలాడిన శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులబోయిన నాగరాజు





**కేసులు పెడతామంటూ బెదిరింపులు..**
**తిట్ల పురాణం ఎత్తుకున్న పులబోయిన నాగరాజు..**
**వాడు వీడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైనం.**



**చేగుంట,జూలై 03 (సూర్యరేఖ ప్రతినిధి)** చదువు సారేడు...బలపాలు దోసెడు...అన్న చందంగా చేగుంట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పాఠశాల పరిస్తితి అధ్వానంగా తయారైందని "శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దోపిడీ" అనే శీర్షికతో గురువారం "సూర్యరేఖ" దినపత్రికలో ప్రచురిత మైన కథనం పాఠకులకు విధితమే.పై కథనం ప్రచురితమైన విషయంలో సదరు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను కిరాణా షాప్ లో వేలకు వేలు చెల్లించి అమ్ముతున్నారని కథనాన్ని రాసిన సూర్యరేఖ ప్రతినిధికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడంతో పాటు మీ మీద కేసులు పెడతాము అని బెదిరింపులకు పాల్పడ్డారు.దీంతో సూర్యరేఖ ప్రత్యేక ప్రతినిధులు మాట్లాడుతూ.. మీ విద్యా సంస్థకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు శ్రీ శ్రీనివాస మొబైల్ అండ్ జిరాక్స్ దుకాణంలో ఎందుకు ఉన్నాయి అని వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెబుతూ స్థానిక సూర్యరేఖ ప్రతినిధిపై వాడు వీడు అంటూ పాఠశాల కరస్పాండెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**-కేసులు పెడతామంటూ బెదిరింపులు..**

మా పాఠశాల గత కొన్ని సంవత్సరాల నుంచి నడుస్తుందని మా పాఠశాల పుస్తకాలు ఏ కిరణా షాప్ లో అమ్మారు అనే ఆధారాలు మీకు దగ్గర ఉన్నాయా లేదంటే మీ మీద కేసులు పెడతామని పులబోయిన నాగరాజు అనే పాఠశాల కరస్పాండెంట్ సూర్యరేఖ ప్రత్యేక ప్రతినిధితో బెదిరింపులకు పాల్పడ్డారు.

**-శిథిలవస్తులో ఉన్న పాఠశాల భవనం..**

చేగుంట మండల పరిధిలో శిథిలావస్థలో ఉన్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ భవనానికి నూతన విద్యా సంవత్సరంలో భాగంగా పాఠశాల యాజమాన్యం రంగులు వేయించారే తప్ప గతంలో నిర్మించిన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకున్న విషయంలో సదరు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# 60 దేశాల్లో సిగాచీ పరిశ్రమ

**మెదక్:** హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫ్యాక్టరీలో ఏం జరిగింది? ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా? ఆ కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా? కేవలం సెబీకి సమాచారం ఇవ్వడం వెనుక అసలు కథేంటి? ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు? ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉన్నారా? అందుకే మేనేజ్‌మెంట్ సైలెంట్‌గా ఉందా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. హైదరాబాద్‌లోని సిగాచి పరిశ్రమలో మూడు రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కంపెనీ వ్యవహారాలను ఓ వ్యక్తికి అప్పగించారట. ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్టు తెలుస్తోంది. ఆఫీసులోకి వెళ్తున్న సమయంలో భారీ ఎత్తున బ్లాస్ట్ సంభవిం చిందని అంటున్నారు. హైదరాబాద్ యూనిట్‌లో ఏం జరిగిందో యాజమాన్యానికి, సంబంధిత డైరెక్టర్లకు తెలీదని అంటున్నారు. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టు అయ్యింది. ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. దురదృష్టకరమైన ఘటన జరిగిందని చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించిన ఎలాంటి కారణాలు వివరించలేదు. ఎంతమంది చనిపోయారనేది చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిచి వేస్తున్నట్లు ప్రస్తావించిందని తెలుస్తోంది.



ఫుల్ ఇన్స్యూరెన్స్ ప్లాంట్ అని చెబుతూనే, పెట్టుబడుదారులను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసింది. గడిచిన రెండురోజుల్లో 11 శాతం ఆ కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఘటన తర్వాత ఫీల్డ్‌లో ఎవరూ కనిపించలేదు. ఈ కంపెనీకి రబీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ కాగా, అమిత్ రాజ్ సిన్హా సీఈవో, డైరెక్టర్లు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫార్మా కంపెనీలో కీలకమైంది మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్. చెట్ల నుంచి తీసినవాటితో తెల్లటి పొడి తయారు చేస్తారు. మనం తీసుకునే టాబ్లెట్ చుట్టూ ఉండే తెల్లటి పొడి. ఆ మెటీరియల్ ఆ కంపెనీలో మేకింగ్ జరుగుతోంది. గడిచిన రెండేళ్లుగా ఆ కంపెనీకి దేశ, విదేశాలను భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆ కంపెనీ కార్యలపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. డ్రైయర్ యూనిట్‌లో పేలుడు సంభవించడంతో దాని ప్రభావం హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌పై పడిందని అంచనా వేస్తున్నారు. చివరకు మూడు అంతస్తుల భవనం నేలమట్టం అయ్యింది. హెయిర్ హ్యాండ్లింగ్‌లో యూనిట్‌ను తరచుగా తనిఖీలు చేపట్టాలి. ఆర్డర్లు ఎక్కువగా ఉండడంతో తనిఖీల విషయాన్ని పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రతీ నెల వెళ్లి చేతులు తడుపుకుని రావడం చేస్తున్నారన్న వాదన మరోవైపు బలంగా వినిపిస్తోంది. గుజరాత్‌లో ఆ కంపెనీకి ఉన్న రెండు యూనిట్లను విస్తరించారు. హైదరాబాద్ యూనిట్ విషయానికొస్తే 6400 మెట్రిక్ టన్నులసామర్థ్యం ఉందని అంటున్నారు. అధికంగా ఉత్పత్తికి ప్లాన్ చేసి ఇబ్బందులు తలెత్తినట్టు చెబుతున్నారు. మరోవైపు సిగాచి కంపెనీ రియాక్ట్ అయ్యింది. 40 మంది మృతి చెందినట్టు తెలిపింది. 33 మందికి గాయాలు అయినట్టు వెల్లడించింది. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వనుంది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కంపెనీ సెక్రటరీ వివేక్‌కుమార్ తెలిపారు.

# జనవరి 28 నుంచి తెలంగాణ కుంభమేళ

**వరంగల్ :** ములుగు జిల్లాలో కొలువుదీరిన మేడారం సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఇక్కడ జరుగుతుంది. తాడ్వాయి మండల పరిధిలోని మేడారంలో ప్రతి రెండేళ్లకోసారి ఈ మహా జాతర నిర్వహిస్తారు. అయితే వచ్చే ఏడాది(2026)లో నిర్వహించే మహా జాతరకు సంబంధించి పూజారులు కీలక ప్రకటన విడుదల చేశారు. జాతర తేదీలను ప్రకటించారు.

2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు. 2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది. 2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ మేడారం జాతరలో ముఖ్యమైన ఘట్టం.. పగిడిద్దరాజను తీసుకురావడం. పగిడిద్దరాజును గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో మేడారానికి తీసుకువస్తారు. జాతరలో పగిడిద్దరాజుది ప్రత్యేక స్థానం. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్లలో జాతరకు ఒకరోజు ముందు పగిడిద్దరాజును పెళ్లికొడుకును చేస్తారు. ఆ తర్వాత మరునాడు ఆలయానికి చేరుకొని, బలి, ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్త దుస్తులతో పగిడిద్ద రాజును సిద్ధం చేసి మేడారానికి బయలుదేరుతారు. సాయంత్రానికి మేడారం చేరుకుంటారు.పగిడిద్దరాజును తీసుకొచ్చిన విషయాన్ని.. సమ్మక్క పూజారులకు కబురు పంపిస్తారు. అప్పటికే జాతర కోసం.. ఉదయం సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. కుండ రూపంలో ఉన్న సమ్మక్కను అలంకరిస్తారు. ఆ తర్వాత.. పగిడిద్ద రాజుకు ఆహ్వానం ఇస్తారు. వారిద్దరినీ ఎదురుదెరుగా కూర్చొబెట్టి.. వాయనం ఇచ్చిపుచ్చుకుని.. వివాహం పూర్తి చేస్తారు. పగిడిద్ద రాజును సారలమ్మ గద్దెల వద్దకు తీసుకుని పోతారు.అదే రోజు సారలమ్మకు కన్నేపల్లిలో ఉదయమే రెండు మూడు గంటలపాటు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ నుంచి మేడారం తీసుకువస్తారు. గద్దెల నుంచి ఈ ప్రాంతం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సారలమ్మ గద్దెకు చేరుకునే రోజే తండ్రి పగిడిద్దరాజు ప్రత్యక్షం అవుతాడు. సారలమ్మ భర్త గోవిందరాజును సైతం.. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకువస్తారు. గ్రామస్తులంతా గోవిందరాజును తీసుకుని ఊరేగింపుగా మేడారానికి వస్తారు. ఒకే రోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెలపైకి చేరుకుంటారు.ఆ తర్వాత చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకుని వస్తారు. అధికార లాంఛనాలతో పోలీసుల తుపాకీ కాల్పుల గౌరవ వందనం, ఎదురుకోళ్ల ఘట్టంతో సమ్మక్కను ఆహ్వానిస్తారు. అయితే మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలకలగుట్టపై నారచెట్టుకింద ఉన్న కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్క ఉంటుంది.

## బ్లూ డాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 50 డ్యూయల్ డెస్కుల వితరణ..



**మందమర్రి,జూలై 03(సూర్యరేఖ)** బ్లూ డాన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఓర్రెగడ్డ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల (బాలుర) విద్యార్థులకు అభ్యాసంలో సౌకర్యం కల్పించే ఉద్దేశంతో 50 డ్యూయల్ డెస్కులను అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాధికారి యాదయ్య,సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్,మున్సిపల్ కమిషనర్ రాయలింగు,ఎంఈఓ దత్తుమూర్తి,పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్,లు హాజరై డ్యూయల్ డెస్కులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయని, బ్లూ డాన్ సంస్థ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని చూపిన సంఘసేవా దృక్పథం అభినందనీయమని పేర్కొన్నారు.బ్లూ డాన్ సంస్థ ప్రతినిధులు విదు మౌళి,శ్రీకాంత్,లు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అందించాలనే సంకల్పంతో ఈ డెస్కులను అందించామని,ఇది మా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.పద్మజ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..**
**రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి**



**రాజేంద్రనగర్,జులై03 (సూర్యరేఖ)** విద్యార్థుల భవిష్యత్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడు తుందని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ మే రకు గురువారం ఉప్పర్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల సమస్యలపై కనీస స్పందన లేదని విమర్శించారు.విద్యార్థి వ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెబుతారన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని,లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

## ఓ మనిషి...ఎక్కడ నీ బంధు గణం...

**కొల్చారం,జులై03(సూర్య రేఖ):**

ఎక్కడ నీ బంధుగణం..
ఎక్కడ నీ రక్తసంబంధం..
ఎక్కడ నీ కులం..
పట్టు వస్త్రాలు పరుల పాలు..
పట్టు పరుపులు చాకలి పాలు...
ఆస్తిపాస్తులు భార్య,బిడ్డల పాలు...
విర్ర వీగిన దేహం మట్టి పాలు...
మరి నీవేంటి..?
గుక్కెడు తులసి జలం..
నోట్లో గుప్పెడు బియ్యం..
తలపై రూపాయి నాణెం..
ఒంటిపై తెల్లని వస్త్రం..
ఇవి కూడా బూడిద పాలే..
వీటి కోసమా..!నీ ఆరాటం..పోరాటం...!
పగలు ప్రతికారాలు..
మోసపు జీవితాలు..
నాటకపు బ్రతుకులు...
కుల్లు,కుతంత్రాలు..
నయ వంచనలు...
నమ్మకద్రోహాలు...
నీతో వచ్చేది ఎవరు...అసలు నీతో వచ్చేది ఏంటి...?
భార్య ఇంటి గుమ్మం వరకు...
బిడ్డలు కట్టె కాలేవరకు..
బంధువులు స్మశానం వరకు...
కాని నీ మంచితనం నీవు అస్తమించిన ఉదయించే సూర్యునిలా రోజు ప్రకాశిస్తుంది..
నీ బ్రతుకు ఎలా ఉండాలంటే
నీ పేరు చెప్తేనే జనం చెయ్యెత్తి మొక్కాలి..
ఈ మరణం ఎలా ఉండాలంటే దేహం కాలి బూడిదైనా నలుగురు గొప్పగా చెప్పుకునేలా ఉండాలి నీ జీవితం...
నీ చివరి మజిలీలో కూడా స్మశానం కన్నీరు పెట్టాలి..అలా బ్రతకాలి మనిషి..ఓ మనిషి.
( రిపోర్టర్ ప్రవీణ్ )

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన ఎస్సీఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్**

**మందమర్రి,జూలై03(సూర్య రేఖ)** ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన,ఆరోగ్యకరమైన భోజనం అందించాలని సాంఘీక సంక్షేమ శాఖ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్ సూచించారు.మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ లోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని,అలాగే భాగ్యనగర్ కాలనీలో గల సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాన్ని,శ్రీపతి నగర్ లో గల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రికార్డులను,విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ లదేనని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వంట గది,హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిత్యం విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు చూడాలని అన్నారు.వీరి వెంట ఏఎస్ఓ రవీందర్,వార్డెన్ లు తిరుమల కిషోర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుంది





**ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్(ఐక్లిన్ కంపెనీ) ఛైర్మన్ కాటమనేని గోపి**

**రూ.30 లక్షలతో పాఠశాలలో అభివృద్ధి పనులు..**

**పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు,**

**పాఠశాల ఉపాధ్యాయులు..**

**మేడ్చల్,జూలై 03(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరికి నాణ్యమైన విద్య అందుతుందని ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్(ఐక్లిన్ కంపెనీ) చైర్మన్ కాటమనేని గోపి అన్నారు.గురువారం గుండ్లపోచంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ.30 లక్షలతో పూర్తి చేసిన పనులను ఐక్లిన్ కంపెనీ ఎండి ఓకేజిమ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ కాటమనేని గోపి మాట్లాడుతూ...తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని గుర్తు చేశారు. సమాజానికి తమ వంతుగా సహకారం అందించాలనే ఉద్యేశంతో గుండ్లపోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు గత 20 సంవత్సరాలు గా సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. బీజేపీ నాయకులు అమరం మోహన్ రెడ్డి సూచనతో గుండ్లపోచంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కొన్ని సదుపాయాలు అవసరం ఉన్నాయని తెలుసుకొని ఐక్లిన్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి సుమారు రూ.30 లక్షల నిధులతో పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్న విద్యార్థులకు డైనింగ్ హాల్,కిచెన్ షెడ్,స్కూల్ భవనానికి పెయింటింగ్,ప్లంబింగ్ పనులు చేయించినట్లు చైర్మన్ కాటమనేని గోపి చంద్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి నైపుణ్యం కలిగి ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కునియాసు ఓకేజిమ, పరిశ్రమ సిఎఫ్ఓ రుయుచి సైటో,వైస్ ఛైర్మన్ సి.మాధవరావు,వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీకాంత్ సీనియర్ జనరల్ మేనేజర్ కే.గోపీచంద్ సీనియర్ ఇంజనీరింగ్ మేనేజర్ హిరోషి ఇనోహర,డిప్యూటీ జనరల్ మేనేజర్ గాలి శ్రీరామ్,మండల విద్యాశాఖ అధికారి రంగాచారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గల్వ గోపీనాథ్, బీజేపీ నాయకులు అమరం మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ అమరం సరస్వతీ, మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# హెచ్టీ విద్యుత్ కనెక్షన్ల జారీ మరింత సులభం..

## సిఎండి ముషారఫ్ ఫరూఖీ



**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ,తమ వినియోగ దారులకు సమర్థవంతమైన పారదర్శకమైన సేవలను త్వరితగతిన అందించేందుకు గాను,33 కేవీ కొత్త హెచ్‌టీ సర్వీసు దరఖాస్తుల కోసం ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేసిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.ఈ విధానంలో ముందుగా నూతన హెచ్ టీ సర్వీసుకు దరఖాస్తు చేసిన తరువాత హైటెన్షన్ కన్స్యూమర్ సర్వీస్ కనెక్షన్,సిస్టమ్ జీఐఎస్ కోఆర్డినేట్లను సేకరించి ఆ వివరాలను ఎస్ఏఎస్ఏ యాప్ ద్వారా డైరెక్ట్ గా సంస్థ ప్రధాన కార్యాలయంలోని చీఫ్ ఇంజినీర్ కమర్షియల్ కు పంపుతుందన్నారు.ఈ సమాచారం కార్పొరేట్ ఆఫీస్ కు అందగానే యాప్ ద్వారా నేరుగా ఎస్టిమేట్ రూపొందించబడు తుందన్నారు.ఎస్టిమేట్ ఆమోదం తర్వాత డిమాండ్ నోటీసు ఆటోమేటిక్గా జనరేట్ అవుతుందని,ఆ వివరాలు వినియోగదారుడికి మెసేజ్, ఈమెయిల్ ద్వారా పంపబడతాయన్నారు. ఆటో ఎస్టిమేట్ ఆమోదం అయిన విషయాన్ని సంబంధిత ఏడీఈ డీఈ,ఎస్ఈ ఆపరేషన్ సిబ్బందికి ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయ బడుతుందన్నారు.ఈ సింగల్ విండో పద్ధతిలో జరిగే ఈ ప్రక్రియ వలన అతి తక్కువ సమయంలో అన్ని అనుమతులు జారీ అవుతాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లుల సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, పరిశ్రమల విస్తరణ వంటి వివిధ అభివృద్ధి పనుల వలన ముఖ్యంగా తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందన్నారు.కొత్త పరిశ్రమలు ఏర్పాటుదారులు,సాఫ్ట్వేర్ సంతల యాజమాన్యాలకు హెచ్‌టీ కనెక్షన్లు మరింత సులభంగా అందించేందుకు సంస్థ ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్వేర్ సిస్టం ను అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఔత్సహిక పారిశ్రామికవేత్తలు ఈ విధానంలో నేరుగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తులు నేరుగా ప్రధాన కార్యాలయానికి వస్తాయని వాటిని పరిశీలించిన ఉన్నతాధికారులు కనెక్షన్ కు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి ఆ వివరాలను సంబంధిత యాజమాన్యాలకు మెయిల్ రూపంలో అందజేయబడ తాయన్నారు.ఈ విధానంతో యావత్ ప్రక్రియ ఎంతో పారదర్శకంగా,త్వరితగతిన పూర్తి చేయబడి ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు.

## బ్లూ డాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 50 డ్యూయల్ డెస్క్‌ల వితరణ



**మందమర్రి,జూలై03(సూర్య రేఖ)** బ్లూ డాన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఓర్రెగడ్డ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల (బాలుర) విద్యార్థులకు అభ్యాసంలో సౌకర్యం కల్పించే ఉద్దేశంతో 50 డ్యూయల్ డెస్క్‌లను అందజేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి యాదయ్య,సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్,మున్సిపల్ కమిషనర్ రాయలింగు,ఎంఈఓ దత్తు మూర్తి,పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ లు హాజరై డ్యూయల్ డెస్క్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతా యని,బ్లూ డాన్ సంస్థ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని చూపిన సంఘసేవా దృక్పథం అభినందనీయమని పేర్కొన్నారు.బ్లూ డాన్ సంస్థ ప్రతినిధులు విదు మౌళి,శ్రీకాంత్ లు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థికి మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అందించాలనే సంకల్పంతో ఈ డెస్క్‌లను అందించామని,ఇది మా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ పద్మజ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ.2000 నోట్ల మార్పునకు ఆవకాశం..

**ఒక్కసారి రూ.20 వేల మాత్రమే..**




**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం రూ.2,000 నోట్ల ఉపసంహరణ అనంతరం ఇంకా ఎవరి వద్ద అయినా ఆ నోట్లు మిగిలి ఉంటే వాటిని మార్చుకునే అవకాశం రిజర్వ్బ్యాంక్ ఆఫ్ ఇండియా తపాలా శాఖ ద్వారా కల్పించింది.

**-పంపిణీ విధానం..**

ఇండియా పోస్ట్ లేదా ఇన్స్వూర్డ్ రిజిస్టర్ పోస్టు ద్వారా పంపాలి.

**-పరిమితి..**

ఒక్కసారి రూ.20 వేల వరకు మాత్రమే పంపవచ్చు..

**-ఎక్కడికి పంపాలి.**

ఆర్బీఐ నిర్ధారించిన ఏదైనా ఆర్బీఐ క్యారాలయానికి మాత్రమే పంపాలి (మనకు హైదరాబాద్ లో ఉంది)

**-ఇన్సూరెన్స్ తప్పనిసరి..**

పంపే రూ.2000 నోట్ విలువకు సరిపడే రీతిలో ఇన్సూరెన్స్ తప్పని సరిగా తీసుకోవాలి.

**-తీసుకునే పోస్టాఫీసులు..**

జిల్లా హెడ్ పోస్టాఫీసులు,సబ్ పోస్టాఫీసుల్లో మాత్రమే ఈ సౌకర్యం ఉంది.బ్రాంచి పోస్టాఫీసుల్లో లేదు. డబ్బులు పంపే వ్యక్తికి సంబంధించి బ్యాంకు అకౌంట్ నెంబరు,ఐఎఫ్ఎస్ సీ కోడ్,నోట్ల సీరియల్ నంబర్లు, సంబంధిత అప్లికేషన్ ఫారంలో నింపి పంపాలి.

## విశ్రాంత ఉద్యోగులపై కనికరం చూపించండి ఎంపీ సారు



**మంచిర్యాల,జూలై 03(సూర్య రేఖ)** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెరుగుదల,కనీస వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు వినతిపత్రం అందజేశారు. గురువారం బేగంపేట్ విశాఖ టవర్స్ లో ఎంపీ గడ్డం వంశీకృష్ణని కలిసి రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులకు పెన్షన్ పెరుగుదల,మెరుగైన వైద్య సౌకర్యాలు రేషన్ కార్డులు జారీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ నెల 21 నుండి జరిగే వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాల్లో తప్పక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పెన్షన్ పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని అలాగే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు,రేషన్ కార్డులు జారీ చేయుటకు కూడా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కాటేదాన్ రబ్బర్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం




**తప్పిన ముప్పు**

**రాజేంద్రనగర్,జులై03** కాటేదాన్ పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నేతాజీనగర్‌లోని తిరుపతి రబ్బర్ మాట్స్ కర్మాగారంలో గురువారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది.రబ్బరు సామాగ్రి కంపెనీలో ఎక్కువగా నిలువ ఉండటంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి.దీంతో దట్టమైన పొగ చుట్టుపక్కల వ్యాపించడంతో స్థానికులు ఇండ్ల నుంచి భయాందోళనలతో రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం నుంచి కార్మికులు సురక్షితంగా బయట పడ్డారు.ఆ ప్రాంతంలో దట్టంగా నల్లటి పొగ వ్యాపించింది.ఈ విషయం కార్మికులు స్థానికులు వెంటనే అప్రమత్తమై పోలీసులు,ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన నాలుగు ఫైర్ ఇంజన్లు చేరుకొని మంటలు ఆర్పటానికి తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు,డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి సంఘటనా స్థలానికి సందర్శించారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో కార్మికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.పరిశ్రమలో కార్లలో ఉపయోగించే రబ్బర్ మ్యాట్లు తయారవుతాయని అధికారులు వెల్లడించారు.ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని అధికారులు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

## బిజెపి నూతన అధ్యక్షులు రామచందర్ రావును సత్కరించిన ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్,వంగాల సంతోష్ గుప్తా

**ఉప్పల్,జూలై 03(సూర్యరేఖ)** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావును గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ. రామచందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వెల్లడించారు. అనంతరం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన



రామ్ చందర్రావు నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధిని సాధిస్తుందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణగౌడ్,వల్లపు జగన్ యాదవ్,శాఖ రవి,మామిళ్ళ సుధాకర్ యాదవ్, దర్శనల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**బెల్లంపల్లి జూన్ 03(సూర్యరేఖ)**బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాజీపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ యశ్వంత్ చంద్ర,డాక్టర్ వంశీ విద్యార్థులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు.అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు.ప్రిన్సిపాల్ ఊటూరిసంతోష్ కుమార్ మాట్లాడుతూ...వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు,విమెన్ ఎంపవర్మెంట్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఎర్ర సువర్ణ మెడికల్ కో–ఆర్డినేటర్ సిహెచ్. సుదర్శన్ సభ్యులు ప్రభాకర్ సమ్మయ్య, రసయ్య,మహేశ్వర్ రెడ్డి,జయ చందర్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన మొహరం పండుగ వేడుకలు..

**నిజాంపేట,జూన్03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మొహరం పండుగ సందర్భంగా గురువారం పీర్లు కొలువుదీరాయి.ఈ సందర్భంగా ముస్లిం పెద్ద అబ్దుల్ పాషా మాట్లాడుతూ.. మొహరం పండుగ సందర్భంగా ఏడవరోజు పీర్లను నిలుపుకున్నామన్నారు. మొహరం పండుగ వేడుకలను ఆదివారం గ్రామంలో కులాలకు అతీతంగా ఆటపాటలతో దూల ఆడుతూ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటామన్నారు.ఈ వేడుకలకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



### రోశయ్య జయంతిపై ప్రభుత్వ నిర్ణయం పట్ల నాయకుల హర్షం..



**బెల్లంపల్లి,జులై03(సూర్యరేఖ)**ఉమ్మడిరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడంపట్ల మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సంఘం అధ్యక్షులు బాల సంతోష్.హర్షం వ్యక్తం చేశారు.బెల్లంపల్లి పట్టణంలో వారు మాట్లాడుతూ...కొణిజేటి రోశయ్య 16 సార్లు ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఎపి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా,తమిళనాడు గవర్నర్ గా పనిచేసి పార్టీలకు అతీతంగా దేశనాయకుల మన్ననలు పొందారని తెలిపారు.మహోన్నత వ్యక్తి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆయన విగ్రహాన్ని లక్షీకాపూల్ వద్ద ఈనెల 4న సిఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కులగణనతోనే బిసిలకు భవిష్యత్తు..

వెంకటేష్ యాదవ్.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 03(సూర్యరేఖ)** దేశంలో జన గణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓబీసీ వర్గాలలో సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. జన గణనతో పాటు కుల గణన చేపడితే ప్రభుత్వ సర్వీసులో ఓబీసీలకు దక్కల్సిన హక్కులు,ఓబిసి వర్గాలలో చైతన్యం నింపినట్లు అయితదని తెలిపారు.ఓబిసి వర్గాలలో అంతర్లీనమై ఉన్న కుల సమస్యలు,ఆర్థిక వెనుకబాటుతనం,పాలనలో భాగస్వామ్యం లేకపోవడంతో అసమానతలు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు. జన గణనతో పాటు కులగణన జరిగితే ఓబీసీల చైతన్యానికి నాంది పలికినట్టు అవుతుందని పేర్కొన్నారు.

### మెకానిక్ లు ఐక్యమత్యంతో ఉండాలి...

కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కిరణ్



**కామారెడ్డి,జూలై 03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలోని మెకానికులు ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని కామారెడ్డి జిల్లా టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ మెకానిక్ సోదరులకు పిలుపునిచ్చారు.ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా గురువారం టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రాజు,విష్ణు, విజయ్,సంజీవ్,రాజన్న తోపాటు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం





## సకాలంలో మరిన్ని వసతులు కల్పిస్తాం..

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూలై 03 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు.నాచారం డివిజన్లో రూ.75 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారుసావర్కర్ నగర్ రోడ్ నెంబర్-3, ఎరుకల బస్తీ,శ్రీరామ్ నగర్,వివిఎస్ టి.కాలనీలలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రాబోయే తరాలకు అనుగుణంగా వందల కోట్ల నిధులతో బస్తీల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ భవిష్యత్తరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి తన లక్ష్యమన్నారు. త్వరలోనే పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తామని రాబోయే రోజుల్లో చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ.బాలకృష్ణ, ఏఈ. వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్,బారాసా నాయకులు కార్యకర్తలు సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎరుకల బస్తి వాసులు, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు,వివిఎస్ టి.నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎక్స్ హాస్పిటల్స్‌లో అరుదైన గర్భధారణ కేసులో తల్లి,ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడిన వైద్యులు





**ప్లసెంటా పెర్క్రేటా,బ్లాడర్ ఇన్వేజన్,ట్విన్ ప్రెగ్నెన్సీ కలగలిపిన అత్యంత సంక్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించిన బంజారాహిల్స్ టిఎక్స్ హాస్పిటల్స్ టీం..**

**హైదరాబాద్,జూలై03 (సూర్యరేఖ)** బంజారాహిల్స్ లోని టిఎక్స్ హాస్పిటల్స్ లో వైద్యులు అరుదైన ప్రాణాంతక గర్భధారణ సమస్యను విజయవంతంగా నిర్వహించి తల్లి,ఆమె ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడారు.ఈ కేసులో ప్లసెంటా పెర్క్రేటా అనే తీవ్రమైన సమస్య కనిపించింది.ఇది ప్లసెంటా గర్భాశయాన్ని దాటి మూత్రాశయం, సర్విక్స్ (గర్భాశయ ముఖం) వరకు పెరిగి వెళ్లే అరుదైన పరిస్థితి,ఆయేషా సిద్ధికా (29), జహీరాబాద్‌కు చెందినవారు,28 వారాల గర్భంతో డీసీడీఏ (డిసిడిఎ )ట్విన్ బిడ్డలతో తరచూ రక్తస్రావంతో బాధపడుతూ టిఎక్స్ హాస్పిటల్స్ లో చేరారు.గతంలో ఆమెకు రెండు సిజేరియన్ డెలివరీలు, గర్భాశయంపై సర్జరీ జరగడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది.మొదట అల్ట్రాసౌండ్‌లో అనుమానాస్పద ప్లసెంటా సమస్యలు కనిపించగా, ఎంఆర్ఐ స్కాన్ ద్వారా గ్రేడ్ ఆరవ ప్లసెంటా ప్రీవియా, ప్లసెంటా పెర్క్రేటా నిర్ధారణ అయింది. ప్లసెంటా పూర్తిగా గర్భాశయాన్ని కవర్ చేస్తూ మూత్రాశయం లోపలకి కూడా ప్రవేశించింది.

**-ప్రపంచవ్యాప్తంగా అరుదైన పరిస్థితి..**

ట్విన్ ప్రెగ్నెన్సీంప్లసెంటా పెర్క్రేటా ం బ్లాడర్ ఇన్వేజన్ కలిపిన పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ప్రతి 50,000 గర్భధారణల్లో ఒక్కసారి మాత్రమే జరుగుతుంది.ఒక నిర్ణయాత్మక చర్య మూడు ప్రాణాల రక్షణ,మొదటగా రక్తస్రావాన్ని నియంత్రించేందుకు డాక్టర్.అవినాష్ దాల్ (సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్), క్యాథ్ ల్యాబ్‌లో రెండు కామన్ ఇలియాక్ ఆర్టరీల్లో బాలూన్ క్యాథెటర్‌లు వేశారు. డాక్టర్.శృతి పలకొల్ల,డాక్టర్.సుధ ఎస్ (గైనకాలజీ అబ్‌స్టెట్రిక్స్ కన్సల్టెంట్లు) శస్త్రచికిత్స ప్రారంభించారు. ప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయంపై కత్తిరించడం కూడా ప్రమాదకరం,అందుకే రియల్‌టైమ్ అల్ట్రాసౌండ్ సహాయంతో సురక్షితమైన స్థలంలో ఖచ్చితమైన కోత చేశారు.ఒక 1 కిలో పురుష శిశువు,760 గ్రాముల ఆడ శిశువు విజయవంతంగా జన్మించారు.వెంటనే బాలూన్‌లను వేగంగా వాపింపజేసి రక్తస్రావాన్ని నియంత్రించారు.

**తర్వాత:** సిజేరియన్ హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) నిర్వహించబడింది.ప్లసెంటా మూత్రాశయాన్ని ఆక్రమించడంతో,దాదాపు 20 శాతం బ్లాడర్ టిష్యూను రిపేర్ చేయాల్సి వచ్చింది. డాక్టర్.హిదాయతుల్లా,(సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ) చురుకైన పర్యవేక్షణలో డాక్టర్.రాజేష్ మద్దతుతో విజయవంతమైంది. అంతేకాక ప్రొఫెసర్. డాక్టర్ డివిఎల్ నారాయణ రావు(సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ)డాక్టర్.అనిల్ జంపాని, (కన్సల్టెంట్ సర్జన్)లు జీ.ఐ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) అత్యవసర పరిస్థితుల కోసం బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నారు.ఇదొక అధిక ప్రమాద స్థితిలో కీలకమైన ప్రణాళిక భాగం శస్త్రచికిత్స సమయంలో మరియు తర్వాతి ఐసీయూ సంరక్షణను డాక్టర్ ఏడుకొండలు (సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియా క్రిటికల్ కేర్) మరియు డాక్టర్ సందీప్ (కన్సల్టెంట్ అనస్థీషియా క్రిటికల్ కేర్)లు ఎంతో నిబద్ధతతో నిర్వహించారు.తల్లి పిల్లలు ఆరోగ్యంగా బయటపడి ఆశగా వెలిగిన కుటుంబం,ఈ ఆపరేషన్ అనంతరం 10 రోజుల పాటు కంటినస్ పర్యవేక్షణ తర్వాత,జూన్ 28న ఆయేషాని ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు,మేము ఒక తల్లిని రెండు పసిపిల్లలను ఒక కుటుంబాన్ని తిరిగి జీవితం వైపు తీసుకెళ్లిన ఘట్టం" అని డాక్టర్ శ్రీకాంత్ వొడ్నాల అన్నారు,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్,టిఎక్స్ హాస్పిటల్స్,నేపథ్యంలో ఉన్న విశేషమైన నేతృత్వం ఈ వైద్య విజయం సాధ్యపడటానికి చైర్మన్ డాక్టర్. కీర్తికారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రాజు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ వొడ్నాల,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, నవ్య యూనిట్ హెడ్,టిఎక్స్ హాస్పిటల్స్,బంజారాహిల్స్ నాయకత్వ బృందం కీలకంగా నిలిచింది. హైదరాబాద్ లోనే అత్యాధునిక మాతృత్వ సేవలు అత్యవసర వైద్యసహాయం అందుబాటులో ఉందని ఈ విజయం నిరూపిస్తోందని టిఎక్స్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ టీం అన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షులు రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



**ఉప్పల్,జూలై 03 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్.రామచందర్ రావును రామంతపూర్ డివిజన్ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తినేని జగదీష్,బండారు వెంకటరావు రేవు నరసింహ కురుమ కామేశ్వరరావు ఉలుగొండ నారాయణదాసు,వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన బిజెపి అధ్యక్షులు రామచందర్రావు నాయకత్వంలో పార్టీ మరేంతో బలపడుతుందని అన్నారు.బిజెపి సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేసిన రామచంద్రరావుకు అధిష్టాన వర్గం సముచిత స్థానం కల్పించిందని వారు పేర్కొన్నారు.

## డెస్క్ బెంచెస్ డొనేట్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్..



**కామారెడ్డి,జూలై03(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఆరో వార్డు సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో రొటరీ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ వారు డెస్క్ బెంచెస్ డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.అలాగే డెస్క్ బెంచెస్ లు డొనేట్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తూరి పెద్ద సాయిలు,నిట్టు గంగాధర్ రావ్,బక్కన్నగారి రాజు,ముల్క రాజు,బక్కనగారి హన్మాండ్లు,మామిండ్ల అశోక్,సంగిశెట్టి రాజు,రామాంజనెయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నాల సంధ్య, ఉపాధ్యాయులు సుధారాణి రాజయ్య శిరీష యమున,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు డా.కే.లక్ష్మణ్ కు ప్రభు పూజారి జన్మదిన శుభాకాంక్షలు.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై03(సూర్యరేఖ)**రాజ్యసభ సభ్యులు,భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్ ను నాంపల్లి పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి మర్యాద పూర్వకంగా కలసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 100 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



**మందమర్రి,జూలై03(సూర్య రేఖ)** జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు 100 శాతం సబ్సిడీపై మంజూరైన నాణ్యమైన వరి విత్తనాల చిరు సంచులను చెన్నూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ పంపిణీ చేశారు.గురువారం మండలంలోని పులిమడుగు గ్రామానికి చెందిన రైతులు భుక్యా అలివేణి,కున్సోతు సత్యవ్వలకు వరి కెఎన్ఎం 7715,కే ఎన్ఎం 12510 అను రెండు రకాల వరి విత్తనాల చిరు సంచులను 100 శాతం సబ్సిడీపై అందచేశారు.ఈ సందర్భంగా చెన్నూరు ఎడిఎ ప్రసాద్ మాట్లాడుతూ..ఈ పథకం ద్వారా రైతులకు సాగు ఖర్చులను తగ్గించడం,వ్యవసాయ దిగుబడిని పెంచడం ఆహార భద్రతను మెరుగుపరచడమే లక్ష్యమని అన్నారు.వీరికి అందజేసిన ఒక్కో సంచి ఐదు కిలోల బరువు ఉండి దాదాపు పది గుంటల పొలానికి నాటు వేసేందుకు సరిపోతుందని,ఈ విత్తనాలను ప్రత్యేకంగా నారు పోసి వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ ప్రత్యేక యాజమాన్య పద్ధతులను పాటిస్తూ పంట సాగు చేయాలని రైతులకు సూచించారు. తద్వారా విత్తన పనితీరును నివేదించి మిగతా రైతులకు కూడా చిరు వరి విత్తనాలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ చిరు సంచులను సరైన యాజమాన్య పద్ధతులను పాటించి సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు,ముత్యం తిరుపతి రైతులు నీలయ్య,కిషన్, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఓరియెంటేషన్








**ఉప్పల్,జులై 03(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,అకడమిక్ కో-ఆర్డినేటర్ కె.గీత సిబిసిఎస్ విధానం సెమిస్టర్ ఇంటర్నల్ పరీక్షలు, టైంటేబుల్స్ అకడమిక్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.దోస్త్ కోఆర్డినేటర్ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ. ఇప్పటివరకు సీట్ పొందలేక పోయిన విద్యార్థులు నాల్గవ ఫేజ్ లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.కళాశాల వివిధ విభాగాల ఆచార్యులు వారి,వారి శాఖల కమిటీల కార్యక్రమాలు కార్యాచరణ ప్రణాళికలు విజయాలు తెలియజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్,కామర్స్ డా.సిహెచ్ సత్యనారాయణ,బిఏ తరపున డా.ఎన్ రాజశ్రీ, ఫిజికల్ సైన్స్ తరపున డా.వి.శ్రీనివాస రావు,లైఫ్ సైన్సెస్ తరపున డా.ఆర్ చంద్రసాగర్, ఇంకా ఇంగ్లీష్ విభాగం నుండి డా.జి.తిరుపతయ్య కంప్యూటర్ సైన్స్ నుండి డా.ఎస్ యమున కార్యాలయం నుండి కె.అరుణ,సూర్య తదితరులు ప్రసంగించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల నుండి స్పందనను తెలుసుకోవడం జరిగింది.విద్యార్థులకు హాస్టల్ బస్సు పాస్,స్కాలర్షిప్ సౌకర్యాల గురించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

# పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు





**జీలుగా సాగుపై అన్నదాతల ఆసక్తి...**

**నిజాంపేట,జూన్03(సూర్యరేఖ)** తొలకరి పలకరించగానే పంటల సాగు చేసేందుకు రైతుల సిద్ధమవుతున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో వానాకాలం పంటలకు ముందస్తుగానే సాగు చేసేందుకు రైతన్నలు సన్నద్ధమవుతున్నారు.అలాగే రైతులంతా దుక్కులు దున్ని పంటలు వేసేందుకు పొలాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. మరికొందరు రైతులు భూమిని సారవంతంగా లగు చేసేందుకు జీలుగును నాటుకున్నారు. వానాకాలం పంటల సాగుకు వ్యవసాయ అధికారులు ఇప్పటికి కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేశారు.ఎరువులు విత్తనాల కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.నకిలీ విత్తనాలపై నిఘా వేస్తు తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నారు.

**-జీలుగా సాగు భూసార పరిరక్షణకు ఎంతో మేలు..**

**-రైతు బక్కోళ్ల చిన్న రాజయ్య..**

జీలుగా సాగు వరి ఇతర పంటల దిగుబడికి ఎంతో మేలు చేస్తుందని రైతు బక్కోల్ల చిన్న రాజయ్య, పేర్కొన్నారు.తనకు ఉన్న మూడు ఎకరాల పొలంలో జీలుగా సాగు వేసామని తద్వారా సేంద్రీయ పద్ధతులలో భూసారం పెంచడానికి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు,పిల్లి పెసర,జనములు,భూమికి ఎంతో మేలు చేస్తాయన్నారు.వేసిన పంట మంచి దిగుబడి వస్తుంది.

# మరణించిన వ్యక్తివి..నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు



**బెల్లంపల్లి,జూలై03(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో ఓ ఇంటి పైకప్పు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కందుకూరి తిరుపతి కిందపడ్డాడు.దీంతో తీవ్ర గాయాలు కావడంతో అతనిని హుటా హుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.కందుకూరి తిరుపతి చికిత్స పొందుతూ మృతి చెందాడు.అతని కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి అతని నేత్రాలు దానం చేశారు.కందుకూరి తిరుపతి. ఆయన మరణం పలువురికి చూపులు ప్రసాదించడం,మా వ్యక్తి ఇంకా జీవంతో ఉన్నట్టు మేము భావిస్తున్నామని,బాధను దిగమింగే తన నేత్ర దానం అంగీకరిస్తున్నామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**గాయపడిన కార్మికులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందిస్తుంది.. మిత్ర కృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 03(సూర్యరేఖ)** సిగాచి పరిశ్రమ పేలుడు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు తీవ్ర గాయాలైన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ) తెలిపారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సిగాచి పరిశ్రమ పేలుడు ప్రమాద బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగే వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీలేకుండా కృషి చేస్తుందని తెలిపారు.కార్మికులకు సహాయక చర్యలను కార్మికులకు పునరావసం కార్మికులకు అందాల్సిన తక్షణ సహాయాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేశారని అన్నారు.మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సిగాచి పరిశ్రమ యాజమాన్యం ముందుకు వచ్చి ఒక్కొక్క కార్మికునికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వడానికి యాజమాన్యం ప్రకటన చేయడం జరిగిందని కార్మికుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న కార్మికులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించి కార్మికులను కాపాడుకోవడానికి అన్ని రకాలుగా సహాయక చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మిత్ర కృష్ణ పేర్కొన్నారు.

## గోల్కోండ ఎల్లమ్మ తల్లికి ఘనంగా 3వ పూజ..

**ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు బృందం**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 03(సూర్యరేఖ)** గోల్కోండ కోటలో వెలసిన మహిమాన్వత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పాలకమండలి సమేతంగా భక్తి శ్రద్ధలతో గురువారం పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ఆచార వ్యవహారాలతో 3వ పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పాలకవర్గ సభ్యులు ఆకుల చంద్ర శేఖర్,నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్,సింగ్జోగి యాదగిరి,డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హెూల్స్‌ను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేసున్నాం..



**రాజేంద్రనగర్,జూలై 03(సూర్యరేఖ)** వర్షా కాలన్ని దృష్టిలో పెట్టుకొని రాజేంద్రనగర్ జలమండలి అధికారులు మ్యాన్ హెూల్స్ లో పేరుకు పోయిన మట్టి తొలగింపు పనులు చేపట్టారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో మాన్ హెూల్స్ లో పేరుకుపోయిన మట్టిని తొలగించారు.మట్టి తొలగించడం ద్వారా వర్ష కాలంలో వర్షం నీరు సులువుగా వెళ్లేందుకు వీలు ఉంటుందని మైలార్ దేవ్ పల్లి జలమండలి మేనేజర్ ఖాదర్ తెలిపారు.వర్షాకాలంలో, మురుగునీటి వ్యవస్థలో చెత్త పేరుకుపోవడం వల్ల మ్యాన్‌హెూల్స్ జామ్ అయ్యే అవకాశం ఉందన్నారు.నీరు నిలిచిపోవడానికి,రోడ్లపై వరదలు రావడానికి పరిసర ప్రాంతాలకు ముప్పు కలిగించడానికి దారితీస్తుందన్నారు.ఇలాంటి సమస్యలను నివారించడానికి,ప్రజలు చెత్తను మ్యాన్‌హెూల్స్‌లో వేయకుడదని తెలిపారు.మురుగునీటి వ్యవస్థను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మ్యాన్‌హెూల్స్‌ను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు.మ్యాన్ హెూల్స్ లో నుంచి తొలగించిన మట్టిని యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్ ప్రశాంత్ సహాయంతో రోడ్లపై నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు.


## నాణ్యమైన బొగ్గు ఉత్పతి,రవాణా సింగరేణి సంస్థ లక్ష్యం..

**రీజియన్ క్వాలిటీ జిఎం.గోపాల్ సింగ్**



**మందమర్రి,జూలై 03(సూర్యరేఖ)** ఏరియాలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు అందించడమే సింగరేణి సంస్థ లక్ష్యమని,ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ గోపాల్ సింగ్ అన్నారు.రీజియన్ క్వాలిటీ జీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన గురువారం తొలిసారిగా ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనకు ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్,ఏరియా అధికారులు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు. అనంతరం జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం, అధికారులతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా క్వాలిటీ జిఎం మాట్లాడుతూ...నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు సకాలంలో రవాణా చేయడం సింగరేణి సంస్థ లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఏరియా రక్షణ అధికారి భూ.శంకరయ్య,ఐఈడి ఎస్ఇ.కిరణ్ కుమార్,ఏరియా సర్వే అధికారి భుక్య దేశాయ్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు

# సుభాష్ నగర్ పార్కు దుస్థితి





**బెల్లంపల్లి,జులై 03(సూర్యరేఖ)** సుభాష్ నగర్ 65 డిప్ కి మార్గం మధ్యలో ఏర్పాటు చేసినటువంటి చిల్డ్రన్స్ పార్క్ దుస్థితి. పట్టించుకోని అధికారులు. నల్లుల సంగీత అడ్వకేట్ బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ...పార్కు సంబంధించిన అధికారులు, పిల్లలు ఆడుకోవడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్క్ పిచ్చి మొక్కలతో నిండి విషసర్పాలకు జంతువులు నిలయంగా మారిందని,పిల్లలు ఆడుకునే యోగ్యత లేదని,ఈ స్థితి చూసి పిల్లలు రావడం మానేశారని ఇప్పటికైనా పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటుచేసిన పార్కును పిచ్చి మొక్కలను తొలగించి,పిల్లలు ఆడుకునేటట్టుగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఘనంగా హైదర్‌గూడ నల్లపోచమ్మ దేవాలయంలో మండల పూజలు




**రాజేంద్రనగర్,జూలై 03(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీనల్లపోచమ్మ దేవాలయం మండల పూజ మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు.బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్,ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన యంత్ర ప్రతిష్టాపన,శిఖర ప్రతిష్టాపన చేసుకోని 41 మండలం పూరైన సందర్భంగా అమ్మవారి శిఖరానికి కుంభాభిషేకం,హెూమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికంంగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. నల్లపోచమ్మ దీవెనలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఆలయ కమిటీ సభ్యులు



పేర్కొన్నారు.ఈ పూజల్లో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షణ లేని పశువుల ఆసుపత్రి..




**శిథిలావస్థలో కూలుతున్న చెట్లు పగులుతున్న గోడలు..**
**50 సంవత్సరాల పశువుల ఆసుపత్రి..**
**పశువుల ఆరోగ్యం కాదు ఆస్పత్రికి వస్తే అనారోగ్యమే..**
**మండల కార్యాలయాలను పట్టించుకున్న నాయకులు కనీసం దయ చూపలేదు..**
**చికిత్స కేంద్రంపై కూలిన వృక్షం తప్పిన ప్రాణాపాయం..**
**అధికారులు స్పందించాలని కోరుతున్న రైతులు..**

**రామయంపేట్,జూలై 03(సూర్యరేఖ)** రామాయంపేట రాజకీయ పట్టణమే కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగుతున్నది. 50 సంవత్సరాలుగా నిర్మించిన మండల ప్రజా పరిషత్ పురాతన బ్లాక్ ఆఫీస్ భవనాలను తొలగించి నూతనంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్మించిన నాయకులుపై అధికారులు శిథిలవస్తులో ఉన్న మూగజీవాల చికిత్స కేంద్రాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు.నల్ల పోచమ్మ గుడి వెనుకకు ఆనుకొని ఉన్న రామాయంపేట పశువుల ఆసుపత్రి ఇప్పటివరకు కూడా ఎటువంటి మరమ్మత్తులకు కనీస అవసరాలకు నోచుకోకపోవడం విచారకరం. ముందు భాగంలో శిథిలమైపోతున్న రెండు గదులు దానికి ఉన్న మెయిన్ గేటు అలాగే వదిలేసి వెనుక వైపు నుంచి చికిత్స కార్యక్రమాలు చేపడుతుండడంతో ఈ రెండు గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు తాగుబోతులకు



ఆలవాలంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.పశువులు మధ్యలో తగ్గిపోయిన చాలామంది రైతులు పాడి రైతులు గేదెలను ఆవులను పెంచుకుంటున్నారు. అలాగే ఇంటిలో పెంచుకునే కుక్కలు చికిత్స కొరకు పశ్వాసుపత్రి ఎంతైనా అవసరం ఉంది.విలువైన మందులు ఇంజక్షన్లు నిల్వ చేసుకోవడానికి ఉన్న ప్రధాన గది నాచు గోడల పగుళ్లు వర్షం పడితే రక్షణ లేదని,వైద్యాధి కారులు వాపోతున్నారు.ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు మంగళవారం రాత్రి ఆసుపత్రి ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు వానకు విరుచుకు పడడంతో పశువులకు చికిత్స చేసే షెడ్డు పూర్తిగా కూలిపోవడం జరిగింది. ఒకవేళ అది చికిత్స సమయంలో పడి ఉంటే డాక్టర్ తో పాటు రైతులు గేదలు కూడా మరణించేవని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఆరోగ్యకరమైన ఆసుపత్రిని అనారోగ్యకరంగా మార్ ఉన్న పరిస్థితులను గుర్తించి దానికి మరమ్మత్తులు కొత్త చెట్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## అపరిశుభ్రత పరిసరాలలో పల్లె దవఖాన..

**పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని కోరుతున్న గ్రామస్తులు..**



**నిజాంపేట,జులై03(సూర్యరేఖ)**మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడినటువంటి పల్లె దవఖాన అపరిశుభ్రత పరిసరాలలో ఉన్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు పల్లె దవకాన సమీపంలో గల పిచ్చి మొక్కలు,నీటి నిల్వలు ఉండడంతో ఇబ్బందిగా మారాయి.సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు చెప్పవలసిన వైద్యుల సమీపంలోనే నీటి నిల్వలు ఉండడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం లక్షల వ్యయంతో పల్లె దవఖాన నిర్మించిన వాటిని నిర్వాహణ లోపంతో రోగులకు ఇబ్బందిగా మారింది. ఇకనైనా పూర్తిస్థాయిలో డాక్టర్ తో పాటు దవఖాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## నేడు ఎల్బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల బ్లాక్ జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనం..

**పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్**



**కామారెడ్డి,జూలై 03(సూర్యరేఖ)** నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల బ్లాక్ జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే హాజరై గ్రామ మండల బ్లాక్ జిల్లా శాఖల అధ్యక్షులు ఉద్దేశించి ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని కామారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో గ్రామ మండల పట్టణ బ్లాక్ జిల్లా నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని తెలిపారు.

## కేసీఆర్ కోలుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకుడిగా ఉండాలి..

**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై03(సూర్యరేఖ)** సిఎం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రథసారధి,తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోగ్య సమస్యల కారణంగా వైద్య పరీక్షల కోసం సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. ఆయన ఆసుపత్రికి చేరుకున్న తర్వాత వైద్యులు కేసీఆర్ కు పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ,ఆయన రెగ్యులర్ చెకప్ కోసం వచ్చారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయన్నారు. కేసీఆర్ ఆసుపత్రిలో చేరారనే వార్త దావానలంలా బయటకు రావడంతో గులాబీ పార్టీ శ్రేణుల్లో కొంత ఆందోళన నెలకొందన్నారు.కేసీఆర్ త్వరగా కోలుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకుడిగా ఉండాలని కోరు కుంటున్నామని గున్నాల రంగారెడ్డి అన్నారు.

# అపరిశుభ్రత పరిసరాలలో పల్లె దవఖాన





## పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని కోరుతున్న గ్రామస్తులు..

**నిజాంపేట,జులై03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడినటువంటి పల్లె దవఖాన అపరిశుభ్రత పరిసరాలలో ఉన్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు పల్లె దవకాన సమీపంలో గల పిచ్చి మొక్కలు,నీటి నిల్వలు ఉండడంతో ఇబ్బందిగా మారాయి. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు చెప్పవలసిన వైద్యుల సమీపంలోనే నీటి నిల్వలు ఉండడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం లక్షల వ్యయంతో పల్లె దవఖాన నిర్మించిన వాటిని నిర్వాహణ లోపంతో రోగులకు ఇబ్బందిగా మారింది. ఇకనైనా పూర్తిస్థాయిలో డాక్టర్ తో పాటు దవఖాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# జన్నారం ఫారెస్ట్ డివిజన్ లో ఆస్తులను జప్తు చేసిన లేబర్ కోర్ట్




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై 03(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసులోని సంబంధించిన ఫర్నిచర్ ,కంప్యూటర్ వస్తువులను కోర్టు అధికారులు గురువారం జప్తు చేశారు. గోదావరిఖని లేబర్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు లక్షిపెట్టు అధికారులు జన్నారం ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో గల ఫర్నిచర్ ను చేయడం జరిగిందని లక్షింపేట కోర్టు ఫీల్ ఆఫీసర్ రంజిత్ కుమార్ తెలిపారు.జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దర్శనాల రాజ్యం 1984-85వ సంవత్సరంలో జన్నారం అటవీశాఖ కార్యాలయంలో వాచర్ గా పని చేశారు.ఇన్ని సంవత్సరాలుగా ఫారెస్ట్ కార్యాలయంలో పనిచేసిన దర్శనాల రాజన్న బడ్జెట్ లేదని చెప్పి అధికారులు 2016వ సంవత్సరంలో పనిలో నుండి తొలగించారు.అతనిని పనిలో తీసుకోవాలని అధికారుల చుట్టూ తిరిగిన నీవు వేరే పని చూసుకో మా దగ్గర జీతం ఇవ్వడానికి బడ్జెట్ లేదని అధికారులు తేల్చి చెప్పడంతో బాధితుడు గోదావరిఖనికి చెందిన లేబర్ కోర్టులో కేసు వేయడం జరిగింది.లేబర్ కోర్టు ఆదేశాల ప్రకారం 2016 నుండి 2021 వరకు వారికి సంబంధించిన ఏరియల్ 17,89,700 రూపాయలు బాధితునికి చెల్లించాలని అటవీశాఖ అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా బాధితునికి ఉద్యోగం కల్పించడంలో గాని,అతనికి చెల్లించవలసిన డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించినందున లేబర్ కోర్టు ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో గల ఆస్తులను జప్తు చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు లక్షిత్ కోర్టు సిబ్బంది గురువారం జన్నారం డివిజనల్ కార్యాలయంలో అటవీ శాఖ కార్యాలయానికి సంబంధించిన వస్తువులను జప్తు చేసి ఐచర్ వ్యాన్ లో తీసుకు వెళ్లడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది రంజిత్ కుమార్ సంధ్యారాణితో పాటు బాధితుడు దర్శనాల రాజ్యం కూడా ఉన్నారు.ఫారెస్ట్ అధికారుల వివరణ కోరగా వారు హైకోర్టులో స్టే కొరకు వెళ్లినట్లు సమాచారం.

# మార్కండేయ నగర్ బస్తీ దవాఖానలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య ఆరోగ్య శిబిరం

**శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన**

**రాజేంద్రనగర్,జూలై 03 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ బస్తీ దవాఖానలో గురువారం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి (టీబీ)నుండి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఇచ్చిన పిలుపు మేరకు ఈ శిబిరం రంగారెడ్డి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పాపారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.బస్తీ ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించడం ముందస్తు పరీక్షల ద్వారా రోగాన్ని త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడమే లక్ష్యంగా ఈ శిబిరం సాగింది.శిబిరంలో టీబీ, హెచ్ఐవీ బీపీ,సీవై-టీబీ వంటి పరీక్షలతో పాటు, అవసరమైనవారికి ఎక్స్‌రే సేవలు కూడా అందించబడ్డాయి. మొత్తం 205 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా,87 మంది సీవై-టీబీ పరీక్షలు,97 మంది ఇన్ఫెక్షన్ స్క్రీనింగ్ టెస్టులు,20 మందికి ఎక్స్‌రేలు చేశారు.ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా మహిళలు వృద్ధులు యువత పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ



సందర్భంగా స్థానిక పెద్దలు ఏర్వ సత్యనారాయణ గద్దె కృష్ణ మాట్లాడుతూ. "ప్రభుత్వం ఆరోగ్యంపై చూపుతున్న శ్రద్ధ అభినందనీయం.ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగవుతుందన్నారు. టీబీ వంటి వ్యాధులపై అవగాహన పెరిగి,సమయానికి చికిత్స ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.క్యాంపులో భూసం రమేష్,వీడేం రమేష్,కోట శ్యామ్,కోట పవన్, యాదగిరి భాస్కర్,ధనుంజయ్,టీ.గోపాల్ వైద్య సిబ్బందిలో డాక్టర్ హుదా ఫిర్‌దోస్ రహీమ్,డాక్టర్ నరేష్,మధుబాబు,ఎర్వ కుమార స్వామి రమేష్ రెడ్డి, గౌరీ,ప్రేమ దేవి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు మాధవి అనిత, చల్ల రత్న, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘానికి విరాళాన్ని అందించిన

**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్**



**కామారెడ్డి,జూలై 03(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో గంగపుత్ర సంఘ సభ్యులు తమ ఆర్థిక,సామాజిక సమస్యలను ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలు విన్న మదన్మోహన్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తానని,సంఘానికి లక్ష రూపాయల సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ రోజు ఆ హామీని నెరవేర్చుతూ రూ.1 లక్ష విరాళాన్ని గంగపుత్ర సంఘ సభ్యులకు స్వయంగా అందజేశారు.ప్రజలతో చేసిన ప్రతి హామీని గౌరవంగా తీసుకుని,నెరవేర్చడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.గంగపుత్ర సంఘ సభ్యులు ఎమ్మెల్యే తామకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి గంగ పుత్ర సంఘ ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మదన్మోహన్ కి కృతజ్ఞతలు తెలియ జేస్తూ,వారి నాయకత్వాన్ని కొనియాడారు.కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి. నియోజకవర్గంలో ప్రతి రోజూ గ్రామలలో పర్యటన చేస్తూ ప్రజలకష్ట సుఖాలు తెలుసుకుంటూ..అభివృద్ధి పనులు పూర్తి చేసుకుంటూ ముందుకెళు_న్నారన్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రజలుబ్రహ్మ రథం పడుతున్నారు.

## ఖర్గే సభను విజయవంతం చేద్దాం..

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,జూలై 03(సూర్యరేఖ)** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలోని ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభలో ఖర్గే ప్రసంగించనున్నారని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని డిప్యూటీ సీఎం వివరించారు.ఎల్బీ స్టేడియంలో సమావేశానికి జరుగుతున్న ఖర్గే పర్యటన సందర్భంగా గ్రామ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో నేరుగా సంభాషిస్తారని అన్నారు.జూలై 4న మధ్యాహ్నం 3 గంటలలోపు కాంగ్రెస్ గ్రామ స్థాయి,మండల స్థాయి అధ్యక్షులు ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలన్నారు.ఈ సమావేశంలో టి.ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,అడికె అర్జున్,నత్తి ధనం జయ,కాశిగారి యాదగిరి,బండారి యాదగిరి,బాస శ్రీనివాస్ మామిడి శెట్టి శ్రీనివాస్, ముజమీల్ అహ్మద్,షేక్ మతిన్,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి..

**తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్**



**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** గండిపేట్ మండల కేంద్రంలో ఉన్న నిబంధనలు పాటించకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు.స్థానికంగా టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్,డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తున్నారని అన్నారు.ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే ధిక్కారంతో ఉన్న ప్రవేటు స్కూళ్లపైన చట్టపరమైన చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు.లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకు వెళ్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్, పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంకు భారీగా తరలివెళ్లాలి




తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో సమ్మేళనంకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నట్లు తెలిపారు.రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు,భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి




బీజేపీ నూతన అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర రథసారథిగా రామచంద్రరావు నియమితులు కావడం గొప్ప విషయమని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ మేరకు డివిజన్ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో బీజేపీ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు.పార్టీ శ్రేణులు రామచంద్రరావు నాయకత్వంపై పూర్తి విశ్వాసంగా ఉన్నారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో రామచంద్రరావు సారధ్యంలో బీజేపీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని పార్టీ బలోపేతం దిశగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.బీజేపీ మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులే తప్ప రాష్ట్ర నిధులు లేవని,కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి,వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు దిశగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషిచేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు విశ్వసించారని,అన్ని వర్గాల ప్రజలు యువత సభ్యత్వం తీసుకోవాలన్నారు రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్ నర్సిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి,ఎన్.శంకర్ రెడ్డి పాండు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం



**రామాయంపేట,జులై03(సూర్య రేఖ)** రైతులు స్వల్పకాలిక పంటలైన వరి మొక్కజొన్న ప్రత్తి పంటల కంటే దీర్ఘకాలికంగా ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దాంతో పాటుగా ఈ పంట వల్ల రైతులకు కలిగే దీర్ఘకాలిక లాభాలు గూర్చి రైతులకు వివరించి ఈ పంట సాగు కోసం దరఖాస్తులను గురువారం నాడు సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రామాయంపేటలో స్వీకరించడం జరిగిందన్నారు.రైతులు స్వల్పకాలిక పంటల పండించడం ద్వారా ఎక్కువ పెట్టుబడి తక్కువ ఆదాయం,వన్యప్రాణులైన కోతులు,నెమళ్లు,అడవి పందులు వంటి భారీన పడి నష్టపోయే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో పామాయిల్ కు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో,పండించిన ఆయిల్ పంప్ గెలలను నేరుగా అగ్రిమెంట్ విధానం ద్వారా కంపెనీల ద్వారా కొనుగోలు చేసే విధంగా చట్టంలో రూపొందించి పండించిన పంటకు తప్పనిసరిగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటుగా పంట వేయడానికి కావలసిన బిందు సేద్య పరికరాలపై ఎస్సీ,ఎస్టీ రైతులకు 100%,బీసీ రైతులకు90 %,గత రైతులకు 80 % సబ్సిడీ అందిస్తూ ఆయిల్ మొక్కలపై కూడా అధిక శాతం సబ్సిడీని అందిస్తూ ప్రారంభ దశలో పంటల సాగులో అవగాహనతో పాటుగా అనేక ఇతర సబ్సిడీలు అందజేస్తూ రైతులకు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఉద్యాన మరియు ఆయిల్ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఈ పంట సాగులో సాంకేతిక సలహాలను ఈ అధికారుల దగ్గర పొందవచ్చని మరిన్ని వివరాలకు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి,కృష్ణ సందీప్,ప్రవీణ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో విద్యుత్ దీపాల మరమ్మతులు చేయాలి..

అసోసియేషన్ అధ్యక్షుడు అడికే రాజు



**రాజేంద్రనగర్,జూలై 03 (సూర్యరేఖ)** లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో వెలగని విద్యుత్ దీపాల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు అడికె రాజు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె. రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. అలాగే కాలనీలో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని,రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చలని కోరారు.రోడ్లపై వెలగని విద్యుత్ దీపాల కారణంగా మహిళలు చిన్నారులు రోడ్లపై నడిచే పరిస్థితి లేదన్నారు.ఇదే అదనుగా భావించిన చిరుదొంగలు నడకదారిపై వెళ్లే వ్యక్తులపై దాడులు సైతం చేస్తున్నారని తెలిపారు.వీధి దీపాల సమస్యకు పరిష్కారం చూపాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాధాకృష్ణ,వీరేష్, రవీందర్ హనుమండ్లు,అనిల్ కుమార్,అజీజ్, తదితరులు ఉన్నారు.

## 4వ అంతర్జాతీయ ఇండో నేపాల్ లంగాడి ఛాంపియన్షిప్ రెఫరీగా మైలారం ప్రభాకర్ ఎంపిక



**శంషాబాద్,జులై03(సూర్యరేఖ)** శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామానికి చెందిన మైలారం ప్రభాకర్ నేపాల్ వేదికగా జూలై 4 నుండి 6 వరకు నేపాల్ పోఖారాలో జరుగనున్న 4 వ అంతర్జాతీయ ఇండో నేపాల్ లంగాడి ఛాంపియన్షిప్స్ కు రెఫరీగా ఎంపిక అవ్వడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...తాను ఇప్పటికీ 2 అంతర్జాతీయ లంగాడి ఛాంపియన్షిప్స్ పాల్గొనడం జరిగిందన్నారు.ఇది తనకు మూడవసారి అవకాశం దక్కిందని,ఈ అవకాశం కల్పించిన ఆసియన్ లంగాడి ఫెడరేషన్ కు,లంగాడి ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.ఆసియన్ లంగాడి ఫెడరేషన్ ఇండియా నుంచి 4 రెఫరీలకు అవకాశం ఇవ్వగా మహారాష్ట్ర నుంచి జైవంత్ భోబాటే,సంజయ్ గోవా నుండి సందీప్ పెడ్నేకర్ తెలంగాణ నుండి ప్రభాకర్ పేర్లను ప్రకటించారు.ఈ అవకాశం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలిగినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.లంగాడి ఆట అభివృద్ధి కోసం ఈ అవకాశం మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని వ్యాఖ్యానించారు.

## మెదక్ జిల్లా అర్కెల గ్రామానికి చెందిన గ్రామీణ బాలిక జువేరియా

రాష్ట్ర మహిళా విశ్వవిద్యాలయంలో నక్షత్రంగా వెలుగుతోంది..



**రామాయంపేట, జూలై03(సూర్య రేఖ)** మెదక్ జిల్లా అర్కెల గ్రామానికి చెందిన ధైర్యవంతమైన యువతి జువేరియా, తెలంగాణలోని తొలి మహిళల విశ్వవిద్యాలయమైన వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. గ్రామీణ నేపథ్యాన్ని అధిగమించి, విద్యారంగంలో ఒక నూతన శిఖరాన్ని అధిరోహించిన జువేరియా,నేడు తాను రచించిన పరిశోధనా గ్రంథాన్ని (థీసిస్) సమర్పించి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలందుకుంటోంది.

**ఆమె థీసిస్ శీర్షిక:**
మహిళలు,పిల్లలకు అనుకూలమైన పంచాయతీల నిర్మాణం-సమగ్ర గ్రామీణ పాలన వైపు ఒక అడుగు అనే ఈ పరిశోధనలో గ్రామ స్థాయిలో మహిళా హక్కులు,పిల్లల రక్షణ,సమానతా ప్రాతిపదికన పాలన తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేశారు.ఈ గ్రంథం ప్రొఫెసర్ డాక్టర్ రామన్ కుమార్ మార్గదర్శకత్వంలో పూర్తైంది.అనంతరం జువేరియా మాట్లాడుతూ..ఈ పరిశోధనను సమర్పించడం తనకు గర్వకారణమన్నారు.మా పల్లె మహిళల గొంతు పంచాయతీ వరకూ తీసుకెళ్లడమే నా లక్ష్యం" అని చెప్పారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పుట్ట రమాదేవిరెడ్డి**



**రాజేంద్రనగర్,జూలై 03(సూర్యరేఖ)** గ్రామస్థాయి నుండి పీసీసీ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో తలపెట్టనున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పుట్ట రమాదేవి రెడ్డి అన్నారు. గురువారం ఇటీవల రమాదేవి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా నియమించబడిన సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను స్థానిక పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట రమాదేవిరెడ్డి మాట్లాడుతూ. ఖర్గే,రేవంత్‌రెడ్డిల సభ విజయవంతాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది తొలిసారన్నారు.గ్రామశాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు ఏఐసీసీకి ఉప ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో బహుజన్ సమాజ్ పార్టీ

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్**



**మందమర్రి,జూలై03(సూర్య రేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని,మంచిర్యాల జిల్లాలో జడ్పీటీసీ ఎంపీటీసీల గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతామని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన షేక్ రహీం బాబా,ఎస్ కే వాజీద్,షేక్ సర్ఫ్ అలంలు బిఎస్పీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బిఎస్పి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను ఇప్పటికే సంసిద్ధం చేశామని,జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిఎస్పి కీలకంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్,మండల అధ్యక్షులు మతీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మెకానిక్ డే వేడుకలు



**మందమర్రి,జులై03(సూర్య రేఖ)** అంతర్జాతీయ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణ టూ వీలర్స్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో తమ వృత్తికి గౌరవం తెలుపుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం పట్టణంలోని రామన్ కాలనీ ఏరియాలో నిర్వహించిన వేడుకల్లో యూనియన్ పట్టణ అధ్యక్షులు చిరుత మల్లేష్ యూనియన్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి యేటా జూలై 3న మెకానిక్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. వాహనాలు,యంత్రాలు,ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడం నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్‌ల కృషిని గుర్తించాలన్నారు. వాహనాలు,యంత్రాల మరమ్మత్తులు చేయడంలో మెకానిక్‌ల కృషిని అభినందించేందుకే మెకానిక్ డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నా రు.తమ వృత్తి సేవలకు సమాజం నుండి గౌరవం దక్కాల్సిన అవసరాన్ని కూడా ఈ సందర్భంలో వ్యక్తపరిచారు.మెకానిక్ వృత్తికి ఉన్న ప్రాముఖ్యత ను వివరిస్తూ ఈ వృత్తిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు యూనియన్ కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఎర్రోజు బ్రహ్మం,ప్రధాన కార్యదర్శి ముత్యంపల్లి భాస్కర్,మర్రి రాము మెరుగు కిషన్,కస్తూరి సత్యం,కుమార్,ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ సురేష్ మున్నా ఓదెలు శ్రీను,జగదీష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ జాతికి మొక్కలే ఆధారం

**ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్**



**మందమర్రి,జూలై03(సూర్య రేఖ)**మానవ జాతికి మొక్కలే ఆధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ అన్నారు.గురువారం మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ. మానవ జాతికి మొక్కలే ఆధారమని అన్నారు.మొక్కలు పెంచడంతో వర్షాలు స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు.భవిష్యత్ తరాలకు పచ్చదనం స్వచ్ఛమైన వాతావరణం అందించిన వాళ్ళం అవుతామని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం పరిరక్షించడం పాటు పచ్చదనం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత,హౌసింగ్ ఏఈ జోష్ణ,పంచాయతీ కార్యదర్శి హరీష్,ఈజిఎస్ టిఏ రాజమల్లు,ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య,కాంగ్రెస్ నా యకులు మాసు సంతోష్ కుమార్,బేర సమ్మయ్య గ్రామస్తులు బొజ్జరాజ మణి,సంకే సమ్మక్క,ముప్పిడి అంజయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులు..



**నిజాంపేట,జూన్03(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు.ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టామని గ్రామంలో గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో నీటి తొట్టిలను శుభ్రం గా ఉంచుకోవాలని తొట్టిలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాలు దరి చేరవన్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు.

## కారులో చెలరేగిన మంటలు.. తప్పిన పెను ప్రమాదం

**ఊపిరి పీల్చుకున్న స్థానికులు..**





**రాజేంద్రనగర్,జూలై 03(సూర్యరేఖ)** ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన సుదర్శన్ తన క్విడ్ టిఎస్ 34-5920లో మైలార్‌దేవ్‌పల్లి నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు వెళ్తున్నాడు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలోని భారత్ పెట్రోల్ బంక్‌లో కారులో పెట్రోల్ పోసుకోని వెళ్తున్న క్రమంలో కారులోని ఇంజన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.వెంటనే ఈ విషయాన్ని గమనించిన పెట్రోల్ బంక్ సిబ్బంది ఫైర్ సిలిండర్‌ర్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.సిబ్బంది అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.


# ప్రయాణికుల సౌలభ్యం కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయాలి

**చేవెళ్ల బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి**



**రాజేంద్రనగర్,జులై03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేదా అండర్ పాస్ నిర్మించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ ఉదయనాథ్ ను కోరారు.ఈ మేరకు ఎంపీ మేనేజర్ ఉదయనాథ్ కు లేఖ రాశారు.ఈ మేరకు చేవెళ్ల బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ...ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల రవాణా సౌలభ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకొని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ తరపున,దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ ఉదయనాథ్ కు లేఖ రాశారని తెలిపారు.ఆ లేఖను బీజేపీ నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ లేఖలో నేతాజీనగర్ కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ,వెంకటేశ్వర కాలనీ వంటి పరిసర ప్రాంతాల నుండి అనేక మంది ప్రయాణికులు విద్యార్థులు మహిళలు,వృద్ధులు రైల్వే స్టేషన్‌ను అధికంగా ఉపయోగిస్తున్నార న్నారు.కానీ ప్రస్తుతం బ్రిడ్జ్ లేకపోవడం వల్ల ప్రజలు సుమారు 4 కిలోమీటర్ల మేర అదనంగా నడవాల్సిన దుస్థితిలో ఉన్నారన్నారు.ఇది కేవలం అసౌకర్యమే కాకుండా,జీవన భద్రతకు కూడా పెద్ద ప్రమాదంగా మారిందన్నారు. ప్రజల తరపున ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి లేఖ రాశారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,రంగారెడ్డి జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్,చేవెళ్ల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ సోల్కర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు సాబాద విజయ్ కుమార్ రాజు రామారావు చంద్రశేఖర్,శంకర్,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఇది గమనించారా..
## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

# ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



# సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



# ఆ తేడా పట్టించుకోను.. 'తమ్ముడు'తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: 'చూసీ చూడంగానే' తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్'లో సంధ్యగా, 'స్వాతిముత్యం'లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. "శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు 'జాను' సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి 'తమ్ముడు'లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం" "హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. 'బిగిల్' తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు' టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు" "సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని" "హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. 'వర్ష బాగా పెర్ఫామ్ చేసింది' అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్" అని చెప్పారు.



# హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ శ్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,